అనిపిస్తుందా లేదా గుంపుగా అనిపిస్తుందా? విశ్రాంతిగా ఉంది కదా! విశ్రాంతిగా ఉంటున్నారు, తింటున్నారు, నడుస్తున్నారు. అన్నీ విశ్రాంతిగా ఉన్నాయి కదా! అయినప్పటికీ చాలా అదృష్టవంతులు. ఆ మేళాల వలె మట్టిలో ఉండటంలేదు కదా! పడుకోవడానికి మంచాలు ఉన్నాయి కదా! ఆ మేళాలో అయితే స్నానం చేసినా మట్టే, ఉన్నా కానీ మట్టే మరియు తింటున్నా మట్టే వెంట వస్తుంది. ఇక్కడ పిల్లలు తమ ఇంటికి వస్తున్నారు, నషాగా వస్తున్నారు. బాబా కూడా సంతోషం మరియు పిల్లలు కూడా సంతోషం. హాల్‌లో వెనుక కూర్చున్నవారు అందరికంటే ముందు ఉంటారు. ఎందుకంటే బాప్‌దాదా యొక్క మొదటి దృష్టి చివరికే వెళ్తుంది. మంచిది.

స్వరాజ్యాధికారి నిశ్చింతా చక్రవర్తులైన పిల్లలందరికీ, విశ్వరాజ్యాధికారియై అనేక జన్మలు సంపూర్ణంగా, సంపన్నంగా ఉండే ఆత్మలకు, సదా తిలకము, కిరీటము మరియు సింహాసనాధికారి పిల్లలకు, సదా బేహద్‌సేవ యొక్క ఉత్సాహఉల్లాసాలలో ఉండే విశేష పిల్లలకు, దేశ, విదేశాలలో సమ్ముఖంగా అనుభవం చేసుకునే పిల్లలందరికీ బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల ప్రియస్మృతులు. మరియు వెనువెంట అందరి స్నేహం యొక్క ఉత్తరాలకు కూడా జవాబు ఇస్తున్నారు. విదేశీయులు మరియు దేశీయులు - ఇద్దరూ తమతమ విధిప్రమాణంగా స్వపురుషార్థంలో సిద్ధిని పొందుతున్నారు మరియు సేవలో కూడా సదా ముందుకు వెళ్ళే ఉత్సాహంలో మునిగి ఉన్నారు. ఏ మూలలో ఉన్నా కానీ ప్రతి ఒక్కరి యొక్క స్మృతి, సేవాసమాచారం, ప్రేమ యొక్క ఉత్తరాలు, స్థితి యొక్క ఉత్సాహ, ఉల్లాసాల సమాచారం అన్నీ వచ్చాయి మరియు బాప్‌దాదా పిల్లలందరికీ చాలా, చాలా, చాలా ప్రతి ఒక్కరి పేరుపేరున, ప్రతి ఒక్కరి విశేషత ప్రమాణంగా ప్రియస్మృతులు. మరియు సదా ఇవే ప్రియస్మృతుల యొక్క పాలనలో పాలింపబడుతున్నారు, ఎగురుతున్నారు మరియు ఎగురుతూ, ఎగురుతూ గమ్యానికి చేరుకోవలసిందే లేదా చేరిపోయాము అని చెప్తారా! కనుక ప్రియస్మృతులు మరియు నమస్తే.

## కర్మలగుహ్యగతి జ్ఞాతగా అవ్వండి.....21-11-92

నిశ్చింతాచక్రవర్తిగా తయారుచేసే బాప్‌దాదా తన ప్రసన్నచిత్ ఆత్మలతో మాట్లాడుతున్నారు -

ఈరోజు సర్వఖజానాలను ఇచ్చే బాబా పిల్లలందరి జమాఖాతాను చూస్తున్నారు. ఖజానాలైతే పిల్లలందరికీ తరగని విధంగా లభించాయి మరియు ఒకని ద్వారా, ఒకేవిధంగా లభించాయి. ఒక ఖజానా కాదు, అనేక ఖజానాలు లభించాయి. అయినప్పటికీ ప్రతి ఒక్కరి జమ ఖాతా వేర్వేరు. కొంతమంది సర్వఖజానాలను బాగా జమ చేసుకున్నారు మరికొంతమంది శక్తిననుసరించి జమ చేసుకున్నారు ఎంతగా జమ చేసుకుంటారో అంతగా నడవడిక మరియు ముఖంలో ఆత్మికనషా కనిపిస్తుంది, జమ చేసుకున్న ఆత్మిక గర్వం అనుభవం అవుతుంది. ఆత్మిక గర్వానికి మొదటి గుర్తు ఏమిటంటే ఎంత గర్వం ఉంటుందో అంత నిశ్చింతాచక్రవర్తి యొక్క మెరుపు వారి ప్రతి కర్మలో కనిపిస్తుంది. ఎందుకంటే ఎక్కడ ఆత్మిక గర్వం ఉంటుందో అక్కడ ఏ చింతా ఉ

Created by Universal Document Converter

ండదు. చీకటి మరియు వెలుగు ఎలా అయితే కలిసి ఉండవో అలా గర్వం మరియు చింత రెండూ కలిసి ఒకేచోట ఉండవు.

నిశ్చింతాచక్రవర్తుల యొక్క విశేషత - వారు సదా ప్రశ్నచిత్‌కి బదులు ప్రసన్నచిత్‌గా ఉంటారు. ప్రతి కర్మలో, స్వయం యొక్క సంబంధంలో లేదా సర్వుల సంబంధంలో లేదా ప్రకృతి యొక్క సంబంధంలో కూడా ఏ సమయంలోనైనా, ఏ విషయంలోనైనా ఇది ఇలా ఎందుకు? లేదా ఇలా జరుగుతుంది ఏమిటి? ఇలా కూడా జరుగుతుందా? అని సంకల్పమాత్రంగా కూడా ప్రశ్నార్ధకం ఉండదు, ప్రసన్నచిత్ ఆత్మలు ప్రతి కర్మ చేస్తూ, చూస్తూ, వింటూ, ఆలోచిస్తూ కూడా ఏది జరుగుతుందో అది నా కొరకు మంచిదే మరియు సదా మంచే జరుగుతుంది అని అనుకుంటారు. ప్రశ్నచిత్ ఆత్మ ఎందుకు? ఏమిటి?ఇలా, అలా... అనే అలజడి స్వయాన్ని నిశ్చింత నుండి చింతలోకి తెస్తుంది. నిశ్చింత ఆత్మ చెడుని కూడా మంచిలోకి పరివర్తన చేసుకుంటుంది, అందువలన వారు సదా ప్రసన్నంగా ఉంటారు.

ఈనాటి విజ్ఞాన సాధనాల ద్వారా కూడా వ్యర్ధం, చెడు వస్తువులను పరివర్తన చేసి మంచిగా తయారుచేస్తున్నారు. ప్రసన్నచిత్ ఆత్మ శాంతిశక్తి ద్వారా చెడు విషయం అయినా, సంబంధం చెడుగా అనుభవం అవుతున్నా కానీ చెడుని కూడా మంచిలోకి పరివర్తన చేసుకుని స్వయం కూడా ధారణ చేస్తారు మరియు ఇతరులకు కూడా తమ శుభభావన యొక్క శ్రేష్ట సంకల్పంతో చెడుని మార్చి మంచిని ధారణ చేసే శక్తినిస్తుంది. కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు మరియు అంటున్నారు ఆ విషయమే చెడ్డది లేదా పొరపాటు అయినప్పుడు పొరపాటుని పొరపాటుగానే చెప్పాలి కదా అని. పొరపాటుని పొరపాటుగానే అర్ధం చేసుకోవాలి కదా! అని కానీ పొరపాటుని పొరపాటుగా అర్ధం చేసుకోవటం, తప్పొప్పులను తెలుసుకోవటం వేరేవిషయం కానీ జ్ఞానస్వరూపంతో తెలుసుకునేవారు అర్ధం చేసుకున్న తర్వాత స్వయంలో ఏ ఆత్మ యొక్క చెడుని, చెడుగా తమ బుద్ధిలో ధారణ చేయరు. కనుక అర్ధంచేసుకోవటం వేరే విషయం, అర్ధంచేసుకోవటం వరకు ఒప్పే కానీ స్వయంలో లేదా మీ మనస్సులో,బుద్ధిలో, వృత్తిలో, మాటలో ఇతరుల చెడుని, చెడుగా ధారణ చేయకూడదు మరియు నింపుకోకూడదు. కనుక అర్ధంచేసుకోవటం మరియు ధారణ చేయటం రెండింటిలో తేడా ఉంది. తమని తాము రక్షించుకోవడానికి అంటారు - ఇది తప్పు కనుక తప్పుని తప్పు అనే చెప్పాలి కదా! అని. కానీ తెలివైనవారు ఏం చేస్తారు? ఇది చెడ్డ వస్తువు అని తెలిసినప్పుడు తెలివైనవారు ఆ చెడ్డ వస్తువుని తమ దగ్గర ఉంచుకుంటారా? జాగ్రత్తగా తమ వద్ద పెట్టుకుంటారా? వదిలేస్తారు కదా! లేక జమ చేసుకోవటమే తెలివా? ఇది తెలివా? ఆలోచించండి! ఒకవేళ చెడువిషయాన్ని లేదా చెడు నడవడికను స్వయంలో ధారణ చేసారంటే మీ బుద్ధి, వృత్తి, వాణీ సంపూర్ణస్వచ్ఛం అని అంగీకరిస్తారా? ఒకవేళ కొద్దిగా అయినా ఏదైనా లోపం లేదా మచ్చ ఉండిపోతే, మురికి ఉండిపోతే లోపం ఉన్నవారిని ఎప్పుడూ పరిపక్వం అని అనబడరు. ఎవరి యొక్క చెడు అయినా మనస్సులో ఉంటే వారి మనస్సు సదా ప్రసన్నంగా ఉండదు. మనస్సులో ధారణ అయిన విషయం మాటలోకి తప్పక వస్తుంది. ఒకరి ముందు వర్ణన చేసినా, అనేకమంది ముందు వర్ణన చేసినా కానీ కర్మలగుహ్యగతిని సదా ఎదురుగా ఉంచుకోండి. ఒకవేళ ఎవరి యొక్క చెడు లేదా పొరపాటు విషయం మనస్సులో ఉంచుకోవటంతో పాటు వర్ణన చేస్తే ఆ వ్యర్ధ వర్ణన అనేది ఎలాంటిదంటే నూతిలో అరిస్తే మన ధ్వని మనకే [illegible]

Created by Universal Document Converter

పెద్దగా తిరిగి మన దగ్గరికే వస్తుంది. ఎప్పుడైనా నూతిలో అరిచి చూసారా? ఒకవేళ ఎవరి చెడుని అయినా, పొరపాటుని పొరపాటుగా వ్యాపింపచేసే సంస్కారం ఉండే దానిని మీరు అలవాటు అంటారు, కానీ మీరు ఈరోజు ఎవరినైతే నిందిస్తున్నారో మరియు మిమ్మల్ని మీరు చాలా తెలివైనవారిగా, పొరపాట్లకు దూరంగా ఉన్నవారిగా భావించి వర్ణన చేస్తున్నారు కానీ పక్కా నియమం లేదా కర్మల గుహ్యగతి ఏమిటంటే – ఈరోజు మీరు ఎవరినైతే నిందించారో వారు రేపు మిమ్మల్ని రెండురెట్లు నిందిస్తారు. ఎందుకంటే ఇటువంటి పొరపాటు విషయాలు ఎంత వేగంగా వ్యాపిస్తాయంటే ఎలా అయితే ఏదైనా అంటువ్యాధి యొక్క జీవాణువులు ఎంత తొందరగా వ్యాపిస్తాయో అలాగే ఇవి కూడా అంత తొందరగా వ్యాపించి ఎవరిని మీరు నిందించారో వారి వరకు తప్పక చేరిపోతాయి. మీరు వారిపై ఒక నిందే వేసారు, వారు తమని తాము రుజువు చేసుకోవడానికి మీపై పది నిందలు వేస్తారు. అప్పుడు ఫలితం ఏమి వచ్చింది? కర్మలగతి ఏమయ్యింది? తిరిగి ఎక్కడికి వచ్చింది? ఒకవేళ మీకు ఆ ఆత్మను మంచిగా చేయాలనే శుభభావన ఉంటే పొరపాటు విషయాన్ని శుభభావనా స్వరూపంతో విశేషమైన నిమిత్తస్థానంలో చెప్పవచ్చు అంతేకానీ వ్యాపింపచేయటం తప్పు. కొంతమంది అంటారు – మేము ఎవరికీ చెప్పలేదు కానీ వారు చెప్తుంటే నేను కూడా అవును, అవును అన్నానంతే, మాట్లాడలేదు అంటారు. మీ భక్తిమార్గ శాస్త్రాలలో కూడా వర్ణిస్తారు – చెడు పని చేయలేదు కానీ చూసినా, సహయోగం ఇచ్చినా కూడా పాపమే అని. అలాగే అవును, అవును అని అనటం కూడా కర్మలగుహ్యగతి ప్రకారం పాపంలో భాగం పంచుకోవటం.

వర్తమాన సమయంలో కర్మలగతి యొక్క జ్ఞానంలో చాలా తేలిక అయిపోయారు. కానీ ఈ చిన్న చిన్న సూక్ష్మపాపాలు శ్రేష్ఠ సంపూర్ణస్థితిలో విఘ్నరూపంగా అవుతాయి. కర్మలగతిని తేలికగా తీసుకునే వారి గుర్తులు ఎలా ఉంటాయి? వారు అనుకుంటారు – ఇలా ఇతరులు కూడా చేస్తున్నారు, ఈరోజుల్లో ఇవి జరుగుతూనే ఉంటాయి అని. లేదా తమని తాము తేలిక చేసుకోవడానికి అంటారు – నేను సరదాగా అన్నాను, నా భావం అది కాదు, అలా మాట్లాడేసాను అంటారు. ఈ విధి సంపూర్ణసిద్ధిని పొందటంలో సూక్ష్మ విఘ్నంగా అవుతుంది. అందువలన జ్ఞానం అయితే చాలా లభించింది, రచయిత మరియు రచన యొక్క జ్ఞానాన్ని వినిపించడంలో, వర్ణన చేయటంలో చాలా స్పష్టంగా చేస్తున్నారు కానీ కర్మలగుహ్యగతి యొక్క జ్ఞానం బుద్ధిలో సదా స్పష్టంగా ఉండటం లేదు అందువలన సహజం అయిపోతున్నారు. కొంతమంది పిల్లలు తమ గురించి కూడా ఫిర్యాదులు చేస్తున్నారు – బాబా ఎలా చెప్తున్నారో, పిల్లలపై ఏ ఆశలు పెట్టుకుంటున్నారో, ఏది కోరుకుంటున్నారో, ఎంతగా కోరుకుంటున్నారో అంతగా ఉండటంలేదు అని. దీనికి కారణం ఏమిటి? ఈ అతి సూక్ష్మ వ్యర్థకర్మ బుద్ధిని, మనస్సుని ఉన్నతంగా అనుభవం చేసుకోనివ్వటంలేదు. యోగం చేసుకుందామని కూర్చుంటున్నారు కానీ ఎక్కువ సమయం యుద్ధంలో గడిచిపోతుంది, వ్యర్థాన్ని తొలగించుకుని సమర్థంగా అవ్వటంలోనే సమయం గడిచిపోతుంది. అందువలన ఏమి చేయాలి? ఎంత ఉన్నతంగా అవుతుంటారో అంత ధ్యాస కూడా ఉన్నతంగా పెట్టుకోవలసి ఉంటుంది.

బ్రాహ్మణజీవితం యొక్క మజాలో ఉండాలి. మజాలో ఉండటం అంటే ఏది పడితే అది చేసేసి ఆనందంగా ఉండటం కాదు. ఈ అల్పకాలిక సుఖం యొక్క మజా, అల్పకాలిక సంబంధ,

Created by Universal Document Converter

సంపర్కాల మజా సదాకాలిక ప్రసన్నచిత్ స్థితికి భిన్నమైనది. దీనిని మజాగా అనుకోకూడదు. ఏది వస్తే అది మాట్లాడేయటం, ఏది పడితే అది చేసేసి మేము మజాలో ఉంటున్నాము అంటున్నారు అల్పకాలికంగా మనస్సుకి ఇష్టమైనట్లు ఉండే మజాలో ఉండేవారిగా కాకండి. సదాకాలిక ఆత్మికమజాలో ఉండండి. ఇదే యదార్ధ బ్రాహ్మణజీవితం. మజాలో కూడా ఉండండి మరియు కర్మల గతిని కూడా తెలుసుకోండి. అప్పుడే ఏది కావాలనుకుంటున్నారో, ఎలా కావాలను కుంటున్నారో అలా అనుభవం చేసుకుంటూ ఉంటారు. అర్ధమైందా! కర్మలగతి యొక్క జ్ఞాతగా అవ్వండి. మరలా మరోసారి ఖజానాల జమాఖాతా గురించి చెప్తాను. మంచిది!

**చింతల నుండి విడిపించుకుని నిశ్చింతగా ఉండే నలువైపుల ఉన్న నిశ్చింతాచక్రవర్తి ఆత్మలకు, సదా ప్రసన్నచిత్‌లుగా ఉండే విశేషాత్మలకు, సదా స్వయం పట్ల మరియు సర్వాత్మల పట్ల శ్రేష్టపరివర్తనాశక్తిని కార్యంలోకి తీసుకువచ్చే కర్మయోగి ఆత్మలకు, సదా రచయిత-రచన యొక్క జ్ఞాతలకు మరియు కర్మలగుహ్యగతి జ్ఞాతలకు, ఈవిధమైన జ్ఞానస్వరూప ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి.... 30-11-92

**ఆశీర్వాదాల ఖజానాలతో సంపన్నంగా తయారుచేసే బాప్‌దాదా తన యొక్క జ్ఞానీఆత్మలైన పిల్లలతో మాట్లాడుతున్నారు -**

ఈరోజు సర్వఖజానాల యజమాని బాప్‌దాదా తన సంపన్న పిల్లలను చూస్తున్నారు. ప్రతి ఒక బిడ్డకి అనేకరకాలైన అవినాశి తరగని ఖజానాలు లభించాయి మరియు అవి ఎలాంటి ఖజానాలంటే ఆ సర్వ ఖజానాలు ఇప్పుడు కూడా మరియు ఇక ముందు కూడా అనేకజన్మలు వెంట ఉంటాయి. ఏ ఏ ఖజానాలు మరియు ఎన్ని ఖజానాలు లభించాయో తెలుసా? ఖజానాల ద్వారా సదా ప్రాప్తి లభిస్తుంది. ఖజానాలతో సంపన్నంగా ఉండే ఆత్మ సదా నిండుతనం యొక్క నషాలో ఉంటుంది. సంపన్నత యొక్క మెరుపు వారి ముఖంలో మెరుస్తుంది మరియు ప్రతి కర్మలో సంపన్నత యొక్క మెరుపు స్వతహాగానే కనిపిస్తుంది. ఈ సమయంలో మనుష్యాత్మలకు వినాశి ఖజానాలు లభించాయి.అందువలన కొద్ది సమయం నషా ఉంటుంది. కానీ అవి సదా వెంట ఉండవు అందువలన ప్రపంచంవారు ఖాళీ చేతులతో వెళ్ళాలి అని అంటారు కానీ మీరు నిండుగా అయ్యి వెళ్ళాలి అంటారు. మీ అందరికీ బాప్‌దాదా అనేక ఖజానాలను ఇచ్చారు.

అన్నింటికంటే శ్రేష్టఖజానా మొదటి **ఖజానా** - జ్ఞానరత్నాల ఖజానా. ఈ ఖజానా అందరికీ లభించింది కదా! ఎవరు వంచితంగా ఉండిపోలేదు కదా! ఈ జ్ఞానరత్నాల ఖజానాతో విశేషంగా ఏమి పొందుతున్నారు? జ్ఞానఖజానా ద్వారా ఈ సమయంలో కూడా ముక్తి-జీవన్ముక్తులను అనుభవం చేసుకుంటున్నారు. ముక్తిధామానికి వెళ్ళటం లేదా జీవన్ముక్తి దైవీపదవిని పొందటం అనేది భవిష్య విషయం. కానీ ఇప్పుడు కూడా ముక్తిజీవితం యొక్క అనుభవం చేసుకుంటున్నారు.

Created by Universal Document Converter